కథ

# అభ్యర్థన

టైం చూశా ు- తొమ్మిదీ పది!

కనుచూపు మే లో ఖాళీ ఆటో లేదు. కాన్ఫరెన్స్‌కి లేట్ అయిపోయేలా వుంది. ఏ.ఎస్.రా నగర్ నుంచి నారాయణగూడా అంటే, గంట పైనే పడుతుంది ప్రయాణం!

కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నా ు. పాకెట్ కూంబ్‌తో తల సర్దుకున్నాను.

కాన్ఫరెన్స్‌లో బ్రేక్‌ఫాస్ట్ పెడతారంటే మా ుంజక్క వినలేదు. ప్లేట్ నిండా పూరీలు, కూరా వద్దు వద్దంటున్నా నోట్లో కుక్కింది.

ఎనిమిదిన్నరకల్లా బయలుదేరదాం అనుకున్న నా తొమ్మిది దాటిపోయింది.

పది నిముషాలుగా ఒక ఖాళీ ఆటో కూడా ఆ వైపు రాలేదు.

నాలో టెన్షన్ పెరిగిపోతోంది!

రాధికా థియేటర్ వైపునుంచి ఒక ఆటో స్లో వస్తోంది. అంటే లోపల పాసింజర్లు లేనట్లే!

ప్రాణం లేచి వచ్చింది నాకు!

"నారాయణగూడా శాంతి టాకీస్ దగ్గరకి త్వరగా పోనీయ్!" ఆటో ఎక్కి కూర్చున్నాను నేను.

ఆటో కొద్దిదూరం వెళ్ళగానే ఒక అమ్మాయి ఆటో ఆపమన్నట్లుగా చేయి వూపుతూ రోడ్డుమీదికి వచ్చింది!

ఆటోవాడు ఆపలేదు.

"ఓసారి ఆపు.." నేను అలా అన్నాక కొన్తదూరంలో ఆటో ఆగింది.

ఆ అమ్మాయి ఆటో దగ్గిరకి పరిగెత్తుకు వచ్చింది.

"నేను అర్జంట్‌గా నాంపల్లి వెళ్ళాలి. మీరు ఎక్క దాకా వెళుతున్నారు?"

చెప్పాను నేను.

"అరగంట నుంచీ ఆటోలు లేవు. నేను మీతోపా రావొచ్చా?" అర్థింపుగా అడిగింది ఆమె.

ఆలోచించుకునే టైం లేదు నాకు!

ఆటో మధ్యలో కూర్చున్న నేను ఆ చివరకు జ గాను- ఆమెను ఆటో ఎక్కమన్నట్లుగా!

"నాపేరు పల్లవి" ఆటో సైనిక్‌పురి దాటుతూండ నోరు విప్పింది ఆమె. "నేను ఒక ప్రైవేట్ కంపెనీలో ఇం ర్వ్యూకి వెళుతున్నాను. వాళ్ళు తొమ్మిదిన్నరకల్లా రవ న్నారు!"

నేను "ఆహా! అలాగా!" అన్నట్లు తల ఆడించి, కు భుజం మీదుగా బయటకు చూస్తున్నాను.

నవంబర్ నెల కావడంతో చలిగాలి రివ్వున వీస్తోంది.

"మీ గురించి చెప్పండి!" భుజాన వున్న బ్యాగ్ ఒళ్ళో వున్న ఫైల్ మీదకు మార్చుకుంది ఆమె.

"నేను కెనరాబ్యాంక్ మేనేజర్‌ని. ఇన్‌స్పెక్షన్ వున్నాను. ఈరోజు మా జోనల్ ఆఫీసులో ఇన్స్‌పెక్టర్ల కాన రెన్స్ వుంది. విజయవాడ నుంచి వచ్చాను" క్లుప్తంగా నా గురించి చెప్పాను.

"పేరు చెప్పనే లేదు" నవ్వింది పల్లవి.

చెప్పాను!

తను మరేమీ మాట్లాడకుండా బయటకు చూస్తోంది. పాతికేళ్ళు వుంటాయి ఆమెకి!

మనిషి సన్నగా, పొడుగ్గా వుంది! గులాబీ రంగు నైలెక్స్ చీర! మెడలో ఎటువంటి ఆభరణాలూ లేవు. అయితే పెద్ద పెద్ద కళ్ళు, నవ్వే పెదవులు ఎరినైనా మరో సారి ఆమెకేసి చూసేలా చేస్తాయి!

ఆటో నారాయణగూడా చేరేదాకా మా ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం ఏలింది!

మా జోనల్ ఇన్స్‌పెక్టరేట్ బిల్డింగ్ ముందు ఆటో దిగుతూ మీటర్ చూశాను! డెబ్భై ఎనిమిది రూపాయల యింది!

ఒక యాభై! మూడు పదులు ఆటోవాడి చేతికి ఇస్తూ "మేడమ్‌ని నాంపల్లి దగ్గిర దింపేయి! ఇక్కడ మళ్ళీ మీటర్ వేసి తీసికెళ్ళు!" అన్నాను.

"మెనీ థాంక్స్- ఇదేనా మీ ఆఫీస్!" ఆటోలోంచి తల బయటకు పెట్టి, చూస్తూ అంది పల్లవి.

"అవును! సెకండ్ ఫ్లోర్‌లో!" అప్పటికే ఆలస్యం అయిపోవడంతో, పరుగులాంటి నడకతో లిఫ్ట్‌ని చేరుకున్నాను నేను.

"చాణక్య హాలులో మా కాన్ఫరెన్స్! ఇంకా బయట ఇన్స్‌పెక్టర్లు గుంపులు గుంపులుగా నిలబడి మాట్లాడుకుంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

"మోస్ట్ వెల్‌కమ్!" నవ్వుతూ ఎదురొచ్చి స్వాగతం చెప్పాడు ఆఫీసర్ ఎ.టి.శ్రీనివాసరావు.

ఎప్పుడూ నవ్వుతూ పలకరించే ఆయనంటే నాకెంతో అభిమానం!

మేనేజర్ రమణగారు నీట్‌గా టక్ చేసుకుని టిప్‌టా ప్‌గా వున్నారు. బిజీగా వున్నట్లున్నారు. "బావున్నారా?" అని పలకరించి ఎటో వెళ్ళిపోయారు.

నా కళ్ళు మా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనంతం గారి కోసం వెతుకుతున్నాయి. ఆయన ఎక్కడా కనిపించ లేదు!

మా విజయవాడ యూనిట్ ఇన్స్‌పెక్టర్లు రాఘవయ్య, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రఘురాం, దేవయ్య ఒకచోట గుంపుగా కనిపించారు.

"హాయ్ ఫ్రెండ్స్- గుడ్‌మార్నింగ్!" ఆ గుంపులో చేరిపోయాను నేను!

హడావిడిగా కాన్ఫరెన్స్ హాల్‌లోకి వెళుతున్న క్లర్క్ విజయకుమారి నన్ను చూసి ఆగింది. "ఒకసారి ఇలా వస్తారా?"

అక్కడంతా రణగొణ ధ్వనిగా వుండటంతో ఇద్దరం మెయిన్ గేట్‌కేసి నడిచాం!

"బెంగుళూరు నుంచి మన జి.ఎమ్, డి.జి.ఎమ్- ఇద్దరూ వస్తున్నారు. హైదరాబాద్ సర్కిల్ జి.ఎమ్, డి.జి.ఎమ్‌లు కూడా వస్తున్నారు. వాళ్ళ ఉపన్యాసాలు నోట్ చేయాలి మీరు!"

"ష్యూర్!" వెంటనే ఒప్పేసుకున్నాను నేను.

ఈ కాన్ఫరెన్స్ కోసం జోనల్ ఇన్స్‌పెక్టరేట్ స్టాఫ్ అంతా పదిహేనురోజులుగా కష్టపడుతోంది. ఆదివారం అయినా క్రితం రోజు అందరూ వచ్చి కాన్ఫరెన్స్ హాలుని అందంగా అలంకరించారట! విజయకుమారి, అనసూయ, అనూరాధ కలసి హాలు ముందు ఎంతో నేర్పుగా ఓర్పుగా రంగవల్లులు తీర్చిదిద్దారు. వాళ్ళంతా ఎంతో కష్టపడినప్పుడు నేను ఈమాత్రం చేయలేనా?

"మీరు వివరంగా అంతా వ్రాయనక్కరలేదు. క్లుప్తంగా వ్రాస్తే చాలు!"

"అలాగే! మీరు వేసిన ముగ్గులు బావున్నాయి. డెకరేషన్ బా వుంది. ఏర్పాట్లు బ్రహ్మాండం."

"మీ కోసమే అనుకుంటా. ఎవరో వచ్చారు!" నా మాటలకి మధ్యలోనే అడ్డు తగిలింది విజయకుమారి.

వెనక్కి తిరిగి చూశాను.

ఆమె..పల్లవి!

ఆశ్చర్యపోయాను.


"వైట్ పేపర్స్ మీ సీట్ దగ్గరికి తెచ్చి ఇస్తాను!" విజయకుమారి వెళ్ళిపోయింది.

నేను పల్లవినే గుడ్లప్పగించి చూస్తున్నాను! తను ఇక్కడికెందుకు వచ్చినట్లు?

"ఆటో హిమాయత్‌నగర్ వెళ్ళగానే అనుకోకుండా ఆటో బ్యాక్‌సైడ్‌లో

దీనిని చూశాను. మీరు మర్చిపోయారేమో అనుకుని..." చేతిలో వున్న యాష్ కలర్ బ్రీఫ్‌కేస్ పైకెత్తి చూపిస్తూ అంది పల్లవి!

"అది నాదికాదు! నాంపల్లి పోలీస్ కంట్రోల్ రూమ్‌లో



ఇచ్చేయండి! మీ ఇంటర్వ్యూకి లేట్ అవుతున్నట్లుంది..." డైరెక్ట్‌గా వెళ్ళమన లేకపోయాను.

"నా పట్ల మీ అభిమానానికి థాంక్స్!"

"అదేం మాట? మీరు ఆటో ఎక్కించుకోక పోయి వుంటే నేనింకా ఎ.ఎస్.రావు నగర్‌లోనే వుండే దానినే వెళా! వెళతాను!" వెళ్ళిపోయింది పల్లవి.

వైట్ డ్రెస్‌లో 'మాన్ ఇన్ వైట్' అనంతగారు కాన్ఫరెన్స్ హాల్ లోపల ఏర్పాట్లు చూసి కాబోలు, బయటకు వచ్చారు. అరవై దరిదాపుల్లో కూడా ఆయన ఇరవైలేలా చలాకీగా వుంటారు. ఈ వయసులో కూడా తరచూ పాట్నా, కలకత్తా వెళ్ళి, అక్కడి ఇన్స్‌పెక్టర్లని కలిసి వస్తున్నారు. త్వరలో హాంకాంగ్ కూడా వెళ్ళబోతున్నారు.

"నమస్కారం సార్!" రెండు చేతులూ జోడించాను.

"ఎలా వున్నారు? ఆరోగ్యం ఎలా వుంది? అంత హడావిడిలోనూ ఆదరంగా పలకరించారు ఆయన.

"అంతా బావున్నాం! మీరెలా వున్నారు?"

"ఫైన్!" జి.ఎం వస్తూండటంతే, చకచక మెయిన్ డోర్ కేసి నడిచారు ఆయన.

కాన్ఫరెన్స్ మొదలయింది. మేనేజరు రమణ, గోపాలయ్యశెట్టి, ఆఫీసర్ శ్రీనివాసరావు, క్లర్క్ విజయకుమారి ఎంతో శ్రమించి, ఫైల్ ఎంతో ముచ్చటగా, ఉపయోగపడేదిగా తీర్చిదిద్దారు.

నేను వేదిక మీది హేమాహేమీల ఉపన్యాసాల్లోని సారాన్ని కాగితం మీదకు ఎక్కిస్తున్నాను.

టైం ఎలా గడిచిపోతోందో తెలియడం లేదు.

విజయకుమారి హాలంతా బొంగరంలా తిరుగుతోంది.

స్పీచ్‌లు అయిపోయి, పేపర్ ప్రెజెంటేషన్ మొదలయింది.

నేను రాఘవయ్యగారి పేపర్ ప్రెజెంటేషన్ శ్రద్ధగా వింటున్నాను.

ఇంతలో విజయకుమారి నా దగ్గరకు వచ్చింది. "మీ కోసం ఇందాకటి అమ్మాయి వెయిట్ చేస్తోంది!"

"వాట్?" అదిరిపడ్డాను నేను.

"త్వరగా వెళ్ళిరండి! పావుగంటలో లంచ్‌బ్రేక్!" నేను వ్రాసిన కాగితాలు తీసుకుని వెళ్ళిపోయింది విజయకుమారి!

తప్పనిసరిగా లేచి, బయటకు వచ్చాను. మళ్ళీ పల్లవి ఎందుకు వచ్చినట్లు?

పల్లవి బయట అటూ, ఇటూ పచార్లు చేస్తోంది ఒంటరిగా.

నన్ను చూడగానే, "నాకు జాబ్ వచ్చింది తెలుసా?" అంది ఇంత మొహం చేసుకుని నా దగ్గరకి వస్తూ.

"కంగ్రాట్స్!" పొడిగా అన్నాను నేను.

"మీరు నన్ను ఆటోలో రానివ్వకపోయి వుంటే, నాకీ జాబ్ వచ్చేదే కాదు. ఉన్న నలుగురినీ ఇంటర్వ్యూ చేసి, ఎం.డి ఢిల్లీ వెళ్ళిపోయాడు.

నాలుగోదానిని నేను. నేనే సెలక్ట్ అయ్యాను!"

ఆ సోది అంతా వినే మూడ్ లేదు నాకు.

"లోపల కాన్ఫరెన్స్ జరుగుతోంది!" ఇబ్బందిగా కదులుతూ అన్నాను నేను.

"మీ మేలు మర్చిపోలేను! ఈరోజు మీ లంచ్ నాతోపాటే!"

ఉలిక్కిపడ్డాను నేను. "లంచ్ మాకు ఇక్కడే ప్రొవైడ్ చేశారు. ఎగ్జిక్యూటివ్స్‌తో కలసి లంచ్ చేసే అవకాశం ఎప్పుడోగానీ రాదు!"

నిరాశగా నావైపు చూసింది పల్లవి.

"అయితే సాయంత్రం స్నాక్స్, ఐస్‌క్రీం పార్టీ ఇస్తాను"

"నాకు ఏ పార్టీ వద్దు! మీకు జాబ్ వచ్చింది-సంతోషం! నేను వెళతాను"

"నా అభ్యర్థన మన్నించరూ, ప్లీజ్?" మొహమాటంలో పెట్టేసింది పల్లవి.

నేను మెత్తపడుతున్నానని అనుకుందేమో "మీరు సాయంత్రం నాతో పార్టీకి వచ్చి తీరాలి!" అంది ఖచ్చితంగా.

"సరే" అంటేనేగానీ వదిలేలా లేదు.

నేను 'సరే' అనకుండానే "నేను లంచ్ చేసి, మీకోసం వెయిట్ చేస్తూ వుంటాను!" అంది.

తను సాయంత్రం దాకా ఇక్కడే సెటిల్ అయిపోతుందేమో అని భయం పట్టుకుంది నాకు!

"మా కాన్ఫరెన్స్ అయ్యేసరికి ఐదు దాటిపోతుంది. అప్పటిదాకా ఎక్కడుంటారు మీరు?"

క్షణం ఆలోచనలో పడిన పల్లవి, "అక్కడ" అంటూ కిటికీలోంచి బయటకు చూపించింది చేయిని!

శాంతి టాకీస్ ముందు పెద్ద పెద్ద హోర్డింగ్‌లున్నాయి. 'నువ్వు నాకు నచ్చావ్'.

మాచిరాజు కామేశ్వరరావు

ఆ టైటిల్ చూసి ఖంగుతిన్నాను నేను!

అనంతంగారు ఏదో జోక్ చేసినట్లున్నారు- కాన్ఫ... హాల్‌లోంచి భళ్ళున నవ్వులు వినిపించాయి!

పల్లవి ఉద్దేశ్యం బోధపడటం లేదు.

“నాకు ఇప్పుడు పార్టీ ఇవ్వడం అంత అవసరమ...”

“అవును. మీరు రాక తప్పదు. నేను లంచ్ ... మ్యాట్నీ చూసుకుని, బయట గేట్ దగ్గర మీక... వెయిట్ చేస్తూ వుంటాను!” మరో మాటకి అస్కా... లేకుండా గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది పల్ల...

లోపల ఎన్.ఎన్.రావుగారి పేపర్ ప్రెజెంటేషన్ ... గుతోంది! అన్యమనస్కంగా వింటున్నాను. అసలు ప... ఎవరు? ఎటువంటి అమ్మాయి? ఎందుకంత చ... చూపిస్తోంది? సాయంత్రం తనా పార్టీకి వెళ్ళలా? అ... పరిచయం ఏం వుంది? ఎవరయినా చూస్తే ఏం ... కుంటారు? అయినా నేనెవరో ఆవిడెవరో? ఒక గంట... ఆటోలో ప్రయాణించాం, అంతే! ఆమెకోసం ఇం... బుర్ర బద్దలు కొట్టుకోవాలా?

సాయంత్రం అయిదింటికల్లా కాన్ఫరెన్స్ అయి... యింది. ఆత్మీయులందరినీ మరోసారి కలిసి కాన్ఫ... దిగ్విజయం చేసిన జోనల్ ఇన్‌స్పెక్టరేట్ స్టాఫ్‌ని మరో... అభినందించి క్రిందికి దిగి వచ్చాను.

మెయిన్ గేటు దగ్గర పల్లవి!

మొహం మీద పడుతున్న ముంగురుల్ని సవరిం... కుంటూ, రోడ్డుమీద ఇద్దరు ఆటోవాళ్ళు గొడవ ప... తూంటే చూస్తోంది!

ఆ బిల్డింగ్ నుంచి బయటపడటానికి మరో... లేదు.

ఆ వైపు వెళితే పల్లవి కళ్ళబడటం ఖాయం!

ఈ గండం గట్టెక్కేదెలా? ఎదుటివారికి గట్టిగా చె... లేని, నా మొహమాటానికి నన్ను నేనే నిందించుకున్నా...

అప్పుడే డివిజినల్ మేనేజర్ సిద్దయ్యగారు దేవుడిలా క్రిందకు వచ్చారు.

కర్నూల్‌లో సీనియర్ మేనేజర్‌గా వున్నప్పటి నుంచీ ఆయన నాకు తెలుసు!

“కాన్ఫరెన్స్ అయిపోయిందా? ఎక్కడికి వెళ్ళాలి?” నన్ను చూడగానే ఆప్యాయంగా పలకరించారు ఆయన.

“సర్కిల్ ఆఫీస్‌కి- పాత ఫ్రెండ్స్‌ని కలవాలి!” ఆయన సర్కిల్ ఆఫీస్‌కే బయలుదేరారని పసిగట్టి, చప్పున అబద్ధం ఆడేశాను.

“నేనూ అక్కడికే! రా కారెక్కు”

బ్రతుకు జీవుడా అనుకుంటూ ఆయన కారెక్కేశాను.

కారులో వున్న నన్ను పల్లవి చూడలేదు. నడిచి వస్తున్నవారిని, పట్టి పట్టి చూస్తోంది!

సర్కిల్ ఆఫీస్‌లో మాధవరావుగారిని, అప్పారావుగారిని, మరికొందరిని కలిసి, ఆటో మాట్లాడుకుని, ఏడిం... కల్లా ఏ.ఎస్.రావు నగర్‌లోని మా మంజక్క ఇంట్లో వున్నాను.

* * *

చిత్తూరు బ్రాంచ్ ఇన్‌స్పెక్షన్ మొదలుపెట్టి ఆరోజుకి మూడోరోజు! ఓపెన్ కాష్ క్రెడిట్ లోన్ పేపర్లు చూస్తున్న నా సీట్ దగ్గరకు వచ్చాడు ఆఫీసర్ నాగయ్య “మీకు లెటర్ సార్!” కవర్ నా చేతిలో పెట్టాడు నవ్వుతూ.

ఎప్పుడూ నవ్వుతూ నలుగురిలో కలివిడిగా వుండటం నాగయ్యలో ప్రత్యేకత!

“అప్పుడే నేనిక్కడకు వచ్చినట్లు తెలుసుకున్నదెవరబ్బా!” కించిత్ ఆశ్చర్యంతోనే కవరు చింపాను.

పరిచయం లేని దస్తూరి.

క్రింద సంతకం చూసి తృళ్ళిపడ్డాను.

‘పల్లవి’.

నా కళ్ళు పొందికగా వున్న అక్షరాల వెంట పరుగులు తీస్తున్నాయి.

రావుగారికి,

నమస్తే! మీ ఎడ్రస్ ఎలా తెలిసిందా అని ఆశ్చర్యపోతున్నారు కదూ! మీ జోనల్ ఇన్‌స్పెక్టరేట్‌లోని విజయకుమారిగారు ఇచ్చారు. ఆరోజు నా అభ్యర్ధనని మీరు మన్నించలేదు- అంటే నా గురించి చెడ్డగా భావించి వుంటారు! మీలాంటి జెంటిల్‌మేన్ నన్ను అపార్థం చేసుకోకూడదు! అందుకే ఈ ఉత్తరం!

నేను అనాథని! అవును- జ్ఞానం తెలిసిన దగ్గరనుంచి, భీమవరం దగ్గర ఒక అనాథాశ్రమంలో వున్నాను. నావాళ్ళంటూ లేని నేను, దాతల పుణ్యాన బి.ఏ పూర్తిచేశాను. అక్కడ ఉద్యోగం ఏమీ దొరకలేదు!

ఎవరో అజ్ఞాత దాత ఇచ్చిన ఐదువేల రూపాయలతో పొట్ట చేత పట్టుకుని హైదరాబాద్ వచ్చాను!

మౌలాలీ కొండ దగ్గర, ఒక ముస్లింల ఇంటి వెనుక రేకుల షెడ్‌లో నూటపాతిక రూపాయల అద్దె ఇచ్చి వుంటున్నాను! నేను హైదరాబాద్ వచ్చి రెండునెలలు అవుతోంది. ఉద్యోగం ఏమీ దొరకలేదు. ఆరోజు అర్ధగంట వెయిట్ చేసినా బస్సు రాలేదు. ఆటోలో వెళ్ళే స్తోమతు లేదు! పర్సులో ఇరవై రూపాయలకు మించిలేవు! మీరు దయతలచి ఆటో ఎక్కనివ్వడంతో సమయానికి వెళ్ళగలిగాను. దేవుడు దయవల్ల ఉద్యోగం దొరికి వెయ్యి రూపాయలు ఎడ్వాన్స్‌గా చేతిలోకొచ్చాయి. అయినా ఈ ఆనందం పంచుకోడానికి నాకెవరున్నారు? నన్ను పార్టీ అడిగేవారెవరు? అభినందించేవారెవరు? ఇంతకాలం ఎన్ని విధాలుగానో, ఎందరికో ఋణపడ్డాను.

ఉద్యోగం వచ్చినరోజు కూడా ఎవరికో ఋణపడటం దేనికి? ఆటో ఛార్జీలో సగం ఇస్తానంటే మీరు పుచ్చుకోరు! అందుకే మిమ్మల్ని పార్టీకి రమ్మన్నాను.

అందులో నా స్వార్థం కూడా వుంది. జీవితంలో మొదటి సంపాదన అందుకున్న ఆనందాన్ని మరొకరితో పంచుకోవాలని! మీరెంతో మంచివారిలా కనిపించారు. అందుకే మిమ్మల్ని అభ్యర్థించాను! మీరు రాలేదు! నా ఋణం తీరనేలేదు!

కనీసం క్రింద ఎడ్రస్‌కి జవాబు వ్రాస్తే సంతోషిస్తాను.

-పల్లవి.”

ఆ రాత్రే హోటల్ ప్రతాప్‌లో కూర్చుని, పల్లవికి జవాబు వ్రాశాను.

“పల్లవిగారికి,

అనాలోచితంగా మిమ్మల్ని బాధపెట్టినందుకు మన్నించండి! అయితే మీరేమీ నాకు ఋణపడిపోలేదు! ఆటో ఛార్జీలు మాకు మా బ్యాంక్ ఇస్తుంది! అంతగా ఋణం తీర్చుకోవాలనుకుంటే మీరు కెనరాబ్యాంక్‌లో మీ ఎకౌంట్ పెట్టుకోండి! మీ తోటి ఉద్యోగులతో పెట్టించండి! ఇది నా అభ్యర్థనగా భావించండి. ఉంటాను.

-రావు.”

*

## అవకాశం వస్తే..

‘నువ్వు-నేను’ చిత్రంలో ఉదయ్‌కిరణ్ సరసన నటించిన ఈ సిసింద్రీ సింధీ అమ్మాయి అనిత, అదే హీరోతో వెంకటేశ్వర ఆర్ట్ ఫిలింస్ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. తమిళ చిత్రరంగంలోకి కూడా ప్రవేశించి నాలుగు చిత్రాలు చేజిక్కించుకుంది.

‘సమురాయ్’ చిత్రంలో హీరో విక్రమ్ సరసన- భారతీరాజా తనయుడు మనోజ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ‘అవకాశం వస్తే బాలీవుడ్‌లో కూడా నటిస్తా’ అంటోంది అందాల నటి అనిత!

-శ్వేత

